# తెలుసా?

## ఉదయగిరి పంచాయతీ ఆఫీసు మెడబట్టి గెంటబడిందట!

ఈ రోజుల్లో వార్తాప్రసారానికి పత్రికలు పనిలేదు, రేడియోలు అక్కర్లేదు. ఎక్కడైనా ఒక సంఘటన జరిగితే క్షణాల మీద నాలుగు దిక్కులకు ప్రాకిపోతున్నది, గోలగోలగా చెప్పుకోబడుతున్నది. ఆ విధమైన గుసగుసల వార్తే ఈ ఉదయగిరి సంఘటన:

ఉదయగిరి గ్రామపంచాయితీ కార్యాలయం ఆకస్మాత్తుగా మెడబట్టి బయటకు గెంటబడిందట! పంచాయితీ ఆఫీసు పరాయిపంచనే పడివుండినదట; కాని మొన్న 24 గంటల నోటీసుతో,

### పల్లెల వార్తావళి

తాళాలు పగులగొట్టబడి, ఫైళ్ళుగియిళ్లు కట్టకట్టి బయటవేయబడినాయట. ఆ పంచాయితీ అధ్యక్షుడు ఉరుకులపరుగులమీద హైకోర్టు శరణువేడితే, ఆ రక్షణ వచ్చేలోగానే ఈ పని జరిగిపోయిందట!

ఉదయగిరి పంచాయితీ ఆఫీసు-సొంతది-ఇదివరకు కాలిపోయింది. ఆ కాలిపోవడానికి కారణాలు అప్పుడుఅనేక రకాలుగా అనుకున్నారు. అప్పటినుండి, ఆఫీసు 'పీస్‌మెమోరియల్ క్లబ్'ను ఆక్రమించుకొని అక్కడే పనిచేస్తున్నదట. ఆ క్లబ్ భవనంలోకి ఆఫీసు మారింది 1966 లో నట. అంటే ఆరేళ్లనుండి అక్కడే వుంటున్నదన్నమాట. పంచాయితీవాళ్ళు ఆ క్లబ్బును దురాక్రమణచేశారో, లేక వారి అనుమతితోనే ప్రవేశించారో తెలియదు. తెలియని మరో విషయం-ఆ క్లబ్బు ఎవరిది, అది కారం ఎవరిది, దాన్ని ఎవరు కట్టించారు అనే విషయాలుకూడా తెలియదు. గ్రామస్థులు, అధికారులు కలిసి కట్టించారు అని ఒకమాట. అప్పం అధికార్లదేనని మరో మాట ఎవరిదైనా, పంచాయితీ ఆఫీసు ఆరేళ్ళనుండి అక్కడ పనిచేస్తుంటే అడిగినవాడులేడు, లేపొమ్మన్నవాడు లేడు, అది మాది అని హక్కు తెల్పుకున్నవాడు లేడు కాగితాలమీద, ఉత్తర ప్రత్యుత్తరాల్లో ఏమైనా జరుగుతుండినదో ఏమోకాని, బయటమాత్రం ఈ విషయాన్ని గూర్చి అనుకున్నవాడులేడు. అసలు క్లబ్బు భవనంలో పంచాయితీ ఆఫీసు కాపురం చేస్తున్నదనే సంగతి స్థానికులకుతప్ప బయటివారికి తెలియదు.

అటువంటిది ఇప్పుడేమివచ్చిందో, ఉదిమేళంగా ఈ పని జరిగింది. అది రీడిన్యూ వాళ్ళదని, తాలూకాఫీసు జరగ్గా వున్నందున దీనినికూడా వుపయోగపెట్టుకోదలచి కలెక్టరుగారు ఈ చర్య తీసుకున్నారని ఒకవార్త. కాదు- ఇందులో రాజకీయా లున్నాయని ఇంకోవాదం. అది రెవిన్యూ వాళ్ళ సొంతమనే అనుకొందాం, దానిని స్వాధీనంచేసుకొని ఆఫీసుకు వినియోగపెట్టుకో దలచుకున్నారనే అనుకుందాం; దానికి ఒక క్రమంలేదా? ఒకపద్ధతిలేదా? పంచాయితీ రికార్డులు, వస్తువాహనాలన్నీ బయటపారెయ్యడానికి (తాలూకాఫీసులో భద్రపరచారటలెండి!), భవనాన్ని స్వాధీనంచేసుకోడానికి కలెక్టరుగారికి అధికారముండవచ్చు; కలెక్టరుగారి దృష్టిలో తాను తీసుకున్నచర్య నూటికి నాలుగు వందలపాళ్ళు న్యాయమైందే కావచ్చు; కాని లోకం హర్షించటములేదా? సంసారి న్యాయమనేది ఒకటిలేదా?

జిల్లాలో గ్రూపు సంఘర్షణలున్న ప్రదే

—తరువ 11 వ పేజీలో

### అకాడమీ సభ్యులకు సింహపురి స్వాగతం



కార్యవర్గ సమావేశానికి నెల్లూరు విచ్చేసిన ఆంధ్రసాహిత్య అకాడమీ సభ్యులకు వర్ధమాన సమాజం స్వాగతం చెప్పింది. స్వాగత వేదికమీద ఎడమనుండి కుడికి వరుసగా: ఎల్. మాలకొండయ్య ఐ. ఎ. ఎస్, నోరి నరసింహశాస్త్రి, దేవులపల్లి రామానుజరావు, మరుపూరు కోదండరామరెడ్డి, అకాడమీ అధ్యక్షులు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి, బోయి భీమన్న, గడియారం వెంకటశేషశాస్త్రి, డాక్టరు దివాకర్ల వెంకటావధాని.

# ఆంధ్రభాషకు, వాఙ్మయానికి అపారమైన సేవచేస్తున్న సాహిత్య అకాడమి

## —నెల్లూరులో సమావేశాలు

పదిహేనేళ్లుగా హైదరాబాదులో సాహిత్య సమాలోచనలు, సభలు సమావేశాలు జరుపుతూ; ఆంధ్రదేశంలోని ఉద్దండ పండితులకు, కవిప్రకాండులకు, విమర్శకులకు ఒక సారస్వత కూటమిగా వుంటూ, తాను నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు బహుముఖీనంగా కృషిచేస్తూ, తన నాశ్రయించిన సాహితీపరులకొక కల్పతరువుగా, చల్లనినీడగావుంటున్న ఆం. ప్ర. సాహిత్య అకాడమీ డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారి పుణ్యమాఅని గత 29 తేది ఆ 'కళాభవన్' ను వదలి తెలుగు జనంలోకి వచ్చింది. తన కార్యాలయాన్ని కార్యవర్గ సమావేశాన్ని ఒక్కసారి నెల్లూరికి తరలించింది; ఒక్కరోజు నెల్లూర్లో వుండిపోయింది. సాహిత్య అకాడమి సకలాంధ్ర దేశానికి సంబంధించిందిగనుక దాని కార్యకలాపాలు కార్యక్రమసరళి ఆంధ్రావళికి సన్నిహితం కావాలని, అవగాహనం కావాలని, ఆమోదముద్ర పొందాలని ఈ సారి కార్యవర్గ సమావేశం నెల్లూరులో ఏర్పాటు చేశారట.

కార్యవర్గ సమావేశంతోపాటు వర్ధమాన సమాజ నిర్వాహకులో, రేబాల పట్టాభిరామరెడ్డి రీడింగు రూములో, సాహిత్య అకాడమి గత 15 ఏళ్ళలో ప్రచురించిన, సహాయమందుకొన్న దాదాపు 500 పుస్తకాల ప్రదర్శనకూడా ఏర్పాటుచేశారు. గోపాలరెడ్డిగారు ఆ ప్రదర్శనను ప్రారంభించారు.

ఉదయంనుండి గునుపాటి అతిథి గృహంలో (మొన్నటి జిల్లా కాంగ్రెసు సమావేశ దుర్గంధం ఈ సాహిత్య సమావేశ సుగంధంతో కొట్టుకపోయివుండాలి!) జరిగిన కార్యవర్గ సమావేశానికి అధ్యక్షుడు గోపాలరెడ్డి, కార్యదర్శి దేవులపల్లి రామానుజ రావు, ఉపాధ్యక్షుడు గడియారం వెంకటశేషశాస్త్రి, సభ్యులు పురిపండా అప్పలస్వామి, బోయి భీమన్న, డాక్టర్ బి. ఎన్. రెడ్డి, గడియారం రామకృష్ణ శర్మ, నోరి నరసింహశాస్త్రి, సుబ్బావధాని, మరుపూరు కోదండరామరెడ్డి, ప్రత్యేక ఆహ్వానితుడుగా డాక్టర్ దివాకర్ల వెంకటావధాని హాజరయ్యారు. భీమన్నకు ఇటీవల పద్మశ్రీ బిరుదివ్వటం ఆ సమావేశ ప్రత్యేకత.

సాయంకాలం కార్యవర్గ సభ్యులకు వర్ధమానసమాజం టౌనుహాల్లో గోపాలరెడ్డిగారి అధ్యక్షతన స్వాగతసభ ఏర్పాటు చేసింది. ఆ సభలోనే బోయి భీమన్న 'మణిమానసం' కావ్యాన్ని గోపాలరెడ్డి గారు ఆవిష్కరించారు.

అకాడమీని మరుపూరాయన పరిచయం చేసినాక, దివాకర్లవారు అకాడమి ప్రధానోద్దేశాలను, పనిచేస్తున్న తీరుతెన్నులను సమీక్షించారు. ఆంధ్రభాషకు సమగ్రమైన ప్రామాణికమైన నిఘంటువును నిర్మించడం; శబ్దకోశాలు, విజ్ఞాన కోశాలు, వృత్తిపదకోశాలు వ్రాయించడం, ఆంధ్రభాషా సారస్వతాలకు పెంపుగల్గించడం అకాడమి ఒకలక్ష్యంగా పెంచుకున్న దంటూ; నన్నెచోడుడు, తిక్కన పదవైరి త్రినిగూర్చి ముచ్చటించారు. నన్నెచోడుడు

—తరువ 11 వ పేజీలో






సాహిత్య అకాడమీ కార్యవర్గ సమావేశ సందర్భంలో నెల్లూరులో అకాడమి ప్రచురించిన పుస్తకాల ప్రదర్శనం ఏర్పాటుచేయబడింది. ఆ ప్రదర్శనశాలలో పుస్తకంతో రామానుజరావు, ఆసక్తితో తిలకిస్తున్న డాక్టరు గోపాలరెడ్డి-ఎల్. మాలకొండయ్య; చిత్రంలో ఎడమవైపు పురిపండా అప్పలస్వామి, గడియారం వెంకటశేషశాస్త్రి.

